మన
# ప్రజా ప్రతినిధి
దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 92 శనివారం, జనవరి25 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు
# మాదిగ దండోరా

**-జిల్లా కేంద్రానికి తరలిన మాదిగ దండోరా**
**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ**



మనప్రజాప్రతినిధి//మానకొండూర్:రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో డప్పుల ప్రదర్శన చేశారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జిల్లా కేంద్రానికి మహాజననేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లా కేంద్రానికి వస్తున్న సందర్భంగా ఇల్లంతకుంట మండలం నుండి అత్యధికంగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల తీర్పునిచ్చింది దాని నేపథ్యంలో వచ్చే నెల7వతేదీన రాష్ట్ర నడిబొడ్డున తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు అనే నినాదంతో మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుతో సబ్బండ వర్గాలవారు మూకుమ్మడిగా మద్దతును తెలియజేస్తూ పలుపంచుకుంటున్నారు.ఈ సన్నహాక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రానికి ఆయనకు మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాల మాదిగ సోదరులు వచ్చి ర్యాలీగా తరలించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం



మన ప్రజా ప్రతినిధి // కామారెడ్డి:ఈ సంవత్సరం జాతీయ ఓటర్ల దినోత్సవం థీమ్ ఓటును మించి ఏమీ లేదు నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను. ఇట్టి కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం (25-1-2025) స్థానిక నిజాం సాగర్ చౌరస్తా వద్ద ఉదయం 9 గంటలకు మానవహారం ఏర్పాటు చేయనున్నారని రెవిన్యూ డివిజనల్ అధికారి, ఈఆర్ఓ రంగనాథ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతు భరోసా



మన ప్రజా ప్రతినిధి // కామారెడ్డి:కామారెడ్డి పట్టణంలోని 36,37,39వ, వార్డులో రైతు భరోసా, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు, కార్యక్రమంలో పాల్గొన్న, మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డిఈరోజు కామారెడ్డి పట్టణంలోని 36,37,39వ, వార్డులో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన, రైతు భరోసా. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. కార్యక్రమంలోని,పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా ఆదికారులతో మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ప్రజలకు దిమాగ ఉంటుంది అలాగే రేషన్ కార్డులో పేర్లు లేని వారు. దిగులు చేద్దాం వద్దు అన్నారు ఈ కార్యక్రమంలోని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ స్పందన,వార్డు కౌన్సిలర్లు, పంబరి లతా శ్రీనివాస్, పాత శివ కృష్ణమూర్తి, మోటూరి శ్రీకాంత్, చాట్ల వంశీకృష్ణ, వనిత రామ్మోహన్,ఆర్.వో గోపాల్ రెడ్డి,స్పెషల్ ఆఫీసర్లు. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత




మనప్రజాప్రతినిధి//కామారెడ్డి:టి ఎస్ ఆర్ టి సి కామారెడ్డి బస్సు డిపో లో శ్రీమతి పి ఇందిర డిపో మేనేజర్ గారి ఆధ్వర్యంలో సభ నిర్వహించబడినది. ఇట్టి సభలో శ్రీ ఎం శ్రీనివాస్ ఎం వి ఐ శ్రీమతి నాగమణి ఎం వి ఐ గారు మరియు శ్రీ మహేష్ ట్రాఫిక్ ఎస్ఐ కామారెడ్డి గార్లు పాల్గొన్నారు సురక్షితమైన డ్రైవింగ్ ప్రయాణికుల భద్రత మరియు సురక్షిత శుభప్రదమైన బస్సు ప్రయాణం డ్రైవర్ల వల్లనే సాధ్యమవుతుందని వారు సభలో తెలిపినారు కామారెడ్డి డిపోలో ముగ్గురు అత్యుత్తమమైన డ్రైవింగ్ అలవాట్లు గల డ్రైవర్లను వారు సత్కరించినారు శ్రీ ఎం ఐ అలీ 675 165 డ్రైవర్ గారు 28 సంవత్సరాల సర్వీసు, శ్రీ జావీద్ 675 209 డ్రైవర్ గారు 27 సంవత్సరాల సర్వీసు మరియు ఏ ఎల్ ఎన్ గౌడ్ 675415 డ్రైవర్ గారు 26 సంవత్సరాల సర్వీసు లలో ఒక్క చిన్న ప్రమాదం కూడా వీరి ద్వారా జరగలేదు అని వారు తెలిపినారు వారిని ప్రమాద రహిత డ్రైవర్లుగా సన్మానించారు. మరియు డిపో గ్యారేజి మెకానిక్ సాయిలు, నవీన్ బస్సులకు సరియైన మెంటనేన్స్ చేసి బ్రేక్ డౌన్ కాకుండా చేసినందుకు వారిని కూడా సన్మనిచినారు డిపో మేనేజర్ గారి ఆధ్వర్యంలో డిపో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు మరియు ప్రభుత్వ డాక్టర్లచే రక్త దాన శిబిరం మరియు కంటి పరీక్ష నిర్వహించినారు ఇట్టి కార్యక్రమంలో డిపో సూపర్వైజర్లు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# 33వ సారి రక్తదానం

మనప్రజా ప్రతినిధి // కామారెడ్డిజిల్లా:ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత33 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్న రవికామారెడ్డి



జిల్లా కేంద్రానికి చెందిన ఎల్లవ్వ (62) కు ఆపరేషన్ నిమిత్తమై ఆర్వీఎం వైద్యశాలలో ఒంటిమామిడిలో అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో దోమకొండ మండల కేంద్రానికి చెందిన రవి మానవతా దృక్పథంతో స్పందించి 33 వ సారి రక్తాన్ని అందజేయడం జరిగిందనీ ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణలో ఎక్కడ లేని విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో 100 మంది రక్తదాతలు సంవత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు రక్తదానం చేస్తూ ప్రాణదాతలుగా నిలుస్తున్నారని, అందులో రవి కూడా ఒకరిని ఏమాత్రం ప్రయోజనం ఆశించకుండా తోటి వారి ప్రాణాలను కాపాడడం కోసం ఎంత దూరమైనా వెళ్లి రక్తదానం చేయడం వారికి సమాజం పట్ల ఉన్న బాధ్యత కూడా నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. రక్తదాత కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు

# పహిల్వాన్ పురం లో రసాభాసగా గ్రామసభ



మనప్రజాప్రతినిధి//వలిగొండమండలం:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామసభ రసాభాసగా ముగిసింది.రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు తీసుకునేందుకు గ్రామసభలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే శుక్రవారం వలిగొండ మండలం పహిల్వాన్ పురం గ్రామసభకు వచ్చిన అధికారులను గ్రామస్థులు నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు భూస్వాములకు ఇచ్చారని మండిపడ్డారు.ప్రభుత్వ పథకాలు కాంగ్రెస్ పార్టీ వారికే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో గ్రామసభను ముగించుకుని అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్




మనప్రజాప్రతినిధి//కామారెడ్డి:నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియకామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గల మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చేతులమీదుగా సమాచార హక్కు చట్టం 2005 నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో పారదర్శకత

జవాబు దారితనమే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు అలాగే పేద ప్రజలకు సమాచార హక్కు చట్టం 2005 అనేది ఒక వజ్రాయుధం లాంటిదని అన్నారు.ప్రతి కామారెడ్డి పౌరులు ఈ చట్టం ద్వారా తమకు కావాల్సిన సమాచారాన్ని సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి 30 రోజులలో తీసుకోవచ్చని అన్నారు. ఇటీ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న మరియు జిల్లా అధ్యక్షులు శివపూజ లింగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్ కామారెడ్డి ప్రతినిధులు తిరుకుల రవి మరియు కాసర్ల లింగం తదితరులు పాల్గొన్నారు. ఎం ఏ సలీం రాష్ట్ర డైరెక్టర్
సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్రం.

# ఆర్టీసీ డ్రైవర్ల దినోత్సవం

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల దినోత్సవం**




నేరేడుచర్ల//మన ప్రజాప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర డ్రైవర్ల దినోత్సవంసందర్భంగా నేరేడుచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోదాడ డిపో ఆర్టీసీ డ్రైవర్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జోన్ చైర్మన్ చల్లా,ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి యూసుఫ్, మాట్లాడుతూ డ్రైవర్లు ఎంతో ఏకాగ్రతతో వాహనాలు నడుపుతూ మంచి నైపుణ్యం వుండి గమ్యస్థానాలకు క్షేమంగా నడుపుతూ మంచి నైపుణ్యం వుండి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చడంలో ప్రముఖ పాత్రను వహిస్తున్నారని వారి సేవలుగొప్పవనికొనియాడారు, అనంతరం డ్రైవర్లైనా దరిమిల్లి సైదులు, షేక్ కాజా మియా, ధర్మేంద్ర ప్రసాద్ రావు, రాంబాబు లను ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుండ్రెడ్డి సైదిరెడ్డి, గుండా సత్యనారాయణ, సుందరి క్రాంతికుమార్,కందిబండ శ్రీనివాస్, చిత్రం విశ్వనాథ్, మూలగుండ్ల వెంకటరెడ్డి, సరికొప్పుల నాగేశ్వరరావు, చిలక రాజు శ్రీను, తదితరులు పాల్గొన్నారు


## పెంచికల్ దీన్నే గ్రామంలో
# ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:నేరేడుచర్లమండలం పెంచికల్ దీన్నే గ్రామం ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎడవల్లి నరేష్ మాదిగ ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులు ఒగ్గు సైదులు మాదిగ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి నరేష్ మాదిగ కార్యదర్శి పుట్టపంగా అఖిల్ మాదిగ కోశాధికారి వల్దాసు సునీల్ మాదిగ అధికార ప్రతి సిద్దపంగా నరేష్ మాదిగ నాగరాజు దీపక్ శ్రీహరి కమిటీకి ఎన్నికయ్యారు ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎంఎస్పీ జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ టౌన్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య మాదిగ పట్టణ నాయకులు ఇంజమూరి రాజేష్ మాదిగ పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ వీ చౌకబార్ మాటలు

మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:-ఎర్రబోలు రాజిరెడ్డి సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ పందేండ్ల తర్వాత గ్రామాల్లో సభలు జరుగుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పినోళ్లకే స్కీమ్ లు వచ్చాయని, ఫాంహౌజ్ లో, ఎమ్మెల్యేల ఇండ్లలో లబ్దిదారుల ఎంపిక జరిగేదన్నారు. పదేండ్లు రేషన్ కార్డులివ్వలేదని, ఇప్పుడు గ్రామ సభలకు వచ్చి జనాన్ని రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కేవలం ఎన్నికల సమయంలోనే స్కీమ్లు తీసుకొచ్చారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికవెసులుబాటు ప్రకారం పథకాలు అమలు చేస్తున్నదన్నారు..అప్లికేషన్లు తీసుకోవడం అనేది నిరంతర పక్రియ. ఎవరూ ఆందోళన చెందొద్దు. ఏ ఒక్క అర్హుడూ నష్టపోడు. బీఆర్ఎస్ చేతకానితనం వల్లే ఇన్ని సమస్యలు. ఆ పదేండ్ల పాలన బాగుంటే ప్రజాపాలన లో లక్షల అప్లికేషన్లు ఎందుకొచ్చాయి. వందల ఎకరాలున్న భూస్వాములకు రైతుబంధు ఇచ్చారు. కానీ రేక్కల కష్టాన్ని నమ్ముకున్న కూలీలను ఆదుకోలేదు. వారికి కాంగ్రెస్ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నది.' అని రాజిరెడ్డి అన్నారు..ప్రతిపక్ష నాయకులు ప్రజా సంక్షేమంలో చేపడుతున్న పథకాలు చూసి ఓర్వలేక పోతున్నారు ప్రజాస్వామ్యంపై చౌకబార్ విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేరు. ప్రజా సంక్షేమాన్ని మరియు అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాల ప్రచారాలను ప్రజలే తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నయని రాజిరెడ్డి అన్నారు.



# ఓపెన్ ఇంటర్ గడువు పొడగింపు

మనప్రజాప్రతినిధి//పాల్వంచ: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యం లో నిర్వహించే ఓపెన్ టెన్త్,ఇంటర్ 2024-25 ఫైనల్ అడ్మిషన్స్ గడువు జనవరి 29వ తేదీ వరకు పొడిగించబడినట్లు స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏ. ఐ కోఆర్డినేటర్ జి.భాస్కరరావు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. అడ్మిషన్స్ పొందుటకు ఇదే చివరి అవకాశమని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశమునుసద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఏప్రిల్ చివరి వారం నుండి నిర్వహించబడే వార్షిక పరీక్షలకు తమ సెంటర్ నందు ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పి సి పి క్లాసులు నిర్వహించ బడుతున్నాయని అడ్మిషన్స్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరినారు. మరిన్ని వివరాలకు 9866806532 నంబర్ ను సంప్రదించాలని తెలియజేసినారు జి భాస్కరరావు ఏ ఐ కోఆర్డినేటర్ స్టార్ చిల్డ్రన్ హై స్కూల్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




# రచ్చ రచ్చ సిరూర్ గ్రామసభలో



మనప్రజాప్రతినిధి//అందోల్:-సిరూర్ గ్రామ సభలో అధికారుల నిలదీసిన సిరు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు షాపురం అశోక్ సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం సిరూర్ గ్రామంలో నిజమైన లబ్దిదారులకు అన్యాయం జరుగుతుందంటూ అధికారులను నిలదీసిన సిరూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు షాపురం అశోక్ మరియు గ్రామ ప్రజలు నిజమైన లబ్దిదారులకు పార్టీలకు అతీతంగా న్యాయం చేయాలంటూ అధికారులను నిలదీయడంతో సమాధానం చెప్పలేక వెళ్లిపోయిన అధికారులు

# ప్రభుత్వాన్ని డిమాండ్

మనప్రజాప్రతినిధి//సిద్ది పేట్:- టి వి ఏ సి జె ఎ సి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిద్దిపేట సర్కిల్ ఆఫీస్విద్యుత్ భవన్ ఎదురుగా ఆర్టిజన్ కన్వర్షన్ గురించి తేదీ 20 01.2025 నుండి 24.01.2025 ఐదు రోజులుగా రిలే నిరాదీక్షలు చేస్తున్నారు దీనికి మద్దతుగా టి ఆర్ వి కె ఎస్ సిద్దిపేట సర్కిల్ ప్రధాన కార్యదర్శి కనకయ్య సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు డి పి ఆర్ డిజిటల్ సెక్రటరీ తోర్నాల రాజు మరియు ఆర్గనైజ్ సెక్రెటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి శ్రీనివాస్ టి ఆర్ వి కేస్ పూర్తి మద్దతు తెలిపినది ఈరోజు ముగింపు సభలో సర్కిల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు పూర్తి మద్దతు తెలుపుతూ ఆర్టిజన్ కార్మికులను విద్యా అర్హతలను బట్టి వీరికి కన్వర్షన్ ఇయ్యాలని యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తర్వాత రిలే నిరాహార దీక్షల లో కూర్చున్న వారికి నిమ్మరసం అందించి దీక్షలను విరమింప చేశారు




# అసలైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు

మనప్రజాప్రతినిధి//చిన్నకోదూరు:కాంగ్రెస్ పార్టీ నాయకులు నముండ్ల వినోద్ కుమార్,ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సీయం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఈ నాలుగు పథకాలను అమలు చేసే క్రమం లో తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల వారిగా గ్రామ సభలు పెట్టి ఈ నాలుగు పథకాలను లబ్ది దారులను గ్రామ సబల సమక్షంలో లోనే ఎంపిక చేస్తున్నారు కావున ఈరోజు కమ్మర్లపల్లి గ్రామం లో సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో కమ్మర్లపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభకు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.లబ్దిదారుల జాబితాలో కొందరి పేర్లు రానందున గ్రామ సభలో 4 కౌంటర్లు లో ఏర్పాటు చేసి గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ సమక్షంలో లో గ్రామ ప్రజల నుండి దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి హార్హులను లబ్దిదారుల జాబితాలలో చేర్చడం జరుగుతుంది అని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తుందని అధికారులు ప్రజలకి వివరించడం జరిగింది.గత 10 సంవత్సరాలలో రేషన్ కార్డు లేక ఇందిరమ్మ ఇల్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసారి, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఈ నాలుగు పథకాలు అమలు దిశగా ప్రజలు చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ అశోక్ సార్, ఫీల్డ్ ఆఫీస్ పోచయ్య,గ్రామ పెద్దలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాల్వ జగన్, జక్కుల నాగరాజు, గొడుగు దిలీప్ కుమార్, ఇరుమల ఎల్లయ్య, బద్దిపగా ఎల్లయ్య, మరియు ప్రజలు పాల్గొన్నారు.



# మాదిగల పోరాటానికి మద్దతు

## -మాదిగల ఆత్మ గౌరవ పోరాటానికి -బీసీ హక్కుల సాధన సమితి సంపూర్ణ మద్దతు

సూర్యాపేట//మనప్రజా ప్రతినిధి:మాదిగల హక్కుల కొరకు మందకృష్ణ మాదిగన్న కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియజేశారు. శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మ బిక్ష భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ... దశాబ్దాల తరబడి మాదిగల అణచి వేతకు, అన్యాయానికి గురవుతున్నారని గుర్తించిన సంఘం బీసీ హక్కుల సాధన సమితిఅని, మాదిగలకు రిజర్వేషన్లు కల్పించాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని అట్టి తీర్పును తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం కోసం తెలంగాణ అసెంబ్లీలో చట్టం చేయాలని, ఇది మాదిగ జాతి హక్కు అని, అట్టి హక్కులు హరించి వేసే హక్కు ఎవరికీ లేదని, మాదిగ జాతి హక్కులను కూడా భవిష్యత్తు కూడా హరించి వేసేందుకు కొన్నిశక్తులు ప్రయత్నిస్తూన్నా యని, ఇది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలతో పాటు అగ్రవర్ణాలు కూడా తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఏర్పడిందని, అగ్రవర్ణాలలోని రెడ్డి వర్గీయులు కూడా మాదిగ జాతికి మద్దతు ఇవ్వడాన్ని హర్షిస్తున్నామని, ఎవరో ఒక కులం వారు వ్యతిరేకించడంతో ప్రభుత్వం వెనక అడుగు వేయరాదని ఆయన హితవుపలికారు ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం చేస్తున్న మూడు దశాబ్దాల పోరాటంలో సిపిఐ పార్టీతో పాటు బీసీ హక్కుల సాధన సమితి కూడా వారి వెంట ఉన్నదని ఆయన గుర్తు చేస్తూ భవిష్యత్తులో ఎమ్మార్పీఎస్ వెంట బీసీ హక్కుల సాధన సమితి ప్రయాణం చేస్తుందని ఆయన తెలిపారు బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దంతాల రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు ఖమ్మంపాటి రాము ఉన్నారు



# ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ కలెక్టర్

మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి:హాస్పటల్ కు వచ్చే పేషెంట్లకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గుండాల మండల కేంద్రంలో శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం హాజరు రిజిస్టర్ ను పరిశీలించి సిబ్బంది ఎంతమంది ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకొని మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తో కలిసి డ్రోన్ పని తనాన్ని పరిశీలించారు.డ్రోన్ సహాయంతో టి బి అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి డ్రోన్ ద్వారా బీబీ నగర్ ఎయిమ్స్ పంపడం జరుగుతుందని తెలిపారు.శాంపిల్స్ ను త్వరగా ఆసుపత్రికి చేర్చడం ద్వారా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్యం, మందులు అందజేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, వైద్యాధికారి హైమావతి, సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారుఫోటో రైటప్ : డ్రోన్ ను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్,కలెక్టర్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్





# గ్రామ సభలో జిల్లా ఎస్పీ

మనప్రజాప్రతినిధి//బొప్పపూర్:గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న గ్రామ సభల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఎల్లారెడ్డిపేట్ మండలం బొప్పపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామ సభలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్,సిబ్బంది ఉన్నారు.ఈ సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా సాగిన గ్రామసభ

మనప్రజాప్రతినిధి// ఎల్లారెడ్డిపేట:రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల రాజన్నపేట గ్రామంలోని ఈరోజు గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, మరియు సెక్రటరీ రవి, మాజీ తాజా సర్పంచ్ ముక్క శంకర్, వార్డు సభ్యులు మరియు ఆశా వర్కర్లు ఇట్టి గ్రామసభలో పాల్గొనడం జరిగినది హార్దులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇప్పిస్తామని మరియు రేషన్ కార్డు లేనివారిని రేషన్ కార్డు ఇప్పిస్తామని మరియు రేషన్ కార్డులో పేరు ఎక్కని వారి పేరు ఎక్కించే ప్రయత్నం చేస్తామని రైతు బంధు పడే భూములను గుర్తించి మరియు ప్లాట్లను గుర్తించి వీటిపై డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, మాట్లాడడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గ్రామస్తులు ఎవ్వరు కూడా ఇల్లు రాలేదని మరియు రేషన్ కార్డులో మా పేరు రాలేదని ఆందోళన చెందవద్దని హార్ధులైన అందరికీ ఇప్పిస్తామని ఇలా అన్నారు



# ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి: – ముగిసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలుయాదగిరిగుట్ట బస్ డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు,రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు యాదాద్రి–భువనగిరి జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్ లు హర్ష వర్ధన్ రెడ్డి,ప్రణీత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు.అనంతరం యాదగిరిగుట్ట డిపో నందు గత 26 సంవత్సరాలుగా ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అత్యధిక కాలం ప్రమాద రహిత డ్రైవర్లు గా ఉన్నటువంటి సయ్యద్ రషీద్,ఎస్ బి.రెడ్డి, ఏ.రమేష్ లను సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ..ఆర్టీసీ అభివృద్ధిలో, ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్స్ పాత్ర కీలకమన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు..ప్రతి డ్రైవర్ ప్రమాదాలు జరుగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్,అసిస్టెంట్ ఇంజనీర్ హనుమా నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్, జాకబ్,డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.



# జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా



మనప్రజాప్రతినిధి,యాదాద్రి భువనగిరి: –ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి –జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ కోరారు. శుక్రవారం భువనగిరి లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్ 2 లో జరిగిన జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు, దాతలు , ఉపాధ్యాయులు సమకూర్చిన స్కూల్ బ్యాగ్ లు,వైట్ డ్రెస్ లు,టై,బెల్టు మరియు షూలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోని ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం,నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల విద్యాధికారి పి.నాగవర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మేడి భాస్కర్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చిన్నగారి స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు శోభారాణి, రామకృష్ణారెడ్డి, భాను, మురళి, సామాజిక కార్యకర్తలు అంజయ్య , వినోద్, వెంకటేష్, బాలేశ్వర్, నాయకులు వడిచెర్ల కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు అనిత , వనిత, మమత,విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం

### -డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం దుద్దెడ టోల్ ప్లాజాలో
### -ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించాలి





మనప్రజాప్రతినిధి //కొండపాక మండల్:జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా దుద్దెడ హెచ్ కె ఆర్ టోల్ ప్లాజా లో డ్రైవర్లకు సిబ్బందికి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందని సిద్దిపేట డిటిఓ కోండల్ రావు, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శంకర్ నారాయణ, హెచ్ ఆర్ జియం యోగేశ్వరరావు, ఏజియం విజయ భాస్కర్ రెడ్డి, త్రీ టౌన్ ఎస్ఐ తిరుపతిరెడ్డి, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి టోల్గేట్ వాహన డ్రైవర్లకు రోడ్డు నిబంధనల గురించి టోల్ సిబ్బందికి మెడికల్ క్యాంపు టోల్ ప్లాజా మేనేజర్ అశోక్ రెడ్డి అధ్యక్షతనలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రోడ్డు ప్రమాద ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించి కుటుంబాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉండాలని రోడ్డు ప్రమాదానికి గురైతే వారి కుటుంబం ఆర్థిక పరిస్థితులు పడుతుందని అన్నారు, మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని డ్రైవ్ చేయాలని సూచించారు చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నది రోడ్డు ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థిక మానసికంగా దెబ్బతింటుందని అన్నారు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ జీవితాలను కుటుంబాలను రక్షించుకోవాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి సిబ్బందికి కార్యక్రమం నిర్వహించామన్నారు, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించి వాహనాలు సురక్షిత ప్రాంతాలకు క్షేమంగా చేరాలని వారికి సూచించారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు, లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని విశ్రాంతి తీసుకోవాలని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని తెలిపారు, పెద్ద వాహన డ్రైవర్లు పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలని సూచించారు, రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలని తెలిపారు, ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి సమయంలో రోడ్డుపై వాహనాలు నిలిపోవద్దని అన్నారు, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపే క్షేమంగా గమన స్థానాలకు చేరుకోవాలని సూచించారు, టోల్గేట్ వద్ద వాహన డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు వాహనదారులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు

### -నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



మనప్రజాప్రతినిధి//యాదాద్రి భువనగిరి: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని

ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం రోజు గుండాల మండలంలోని ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఆత్మీయ భరోసా పథకాలు,ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యం తో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు.గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్ళీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు.మొదటి దశలో సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదులక్షలతో కట్టిస్తామన్నారు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజాపాలన గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్ని నిరంతరంగా జరుగుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,జడ్పీ సీఈవో శోభారాణి ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మండల తహసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారుఫోటో రైటప్ ప్రజాపాలన గ్రామ సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సిరిసిల్ల జిల్లా ఎస్పీ



**-మనప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**
**-జర్నలిస్టులు ప్రజల పక్షాన పోరాడాలి**
**-ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సం కోచంగా వార్తలు రాయలన్నారు**
**-పత్రిక రంగంలో మన ప్రజాపురం తెలుగు దినపత్రిక సిరిసిల్ల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు**



మనప్రజాప్రతినిది//రాజన్నసిరిసిల్ల:రాజన్నసిరిసిల్లజిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో అఖిల్ మహాజన్ ఐపీఎస్ చేతుల మీదగా మనప్రజాప్రతినిధిపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ జరిగిందిఎస్పీ కి పూల మొక్కను అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ పులి మల్లేశంగౌడ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంపేట బాలాజీ, సిరిసిల్ల కాన్స్టెన్సీ రిపోర్టర్ నూనె శ్రీనివాస్ ,సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ ఆకులమురళిమోహన్ గౌడ్ ,బి సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధర్నా!



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: ఖమ్మంజిల్లా కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులు శుక్రవారం ఉదయం నుండి పంటకు అవసరమైన ఎరువు యూరియా బస్తాల కోసం పడిగాపులు కాస్తున్నారు.యూరియా ఎరువుల కట్టలు వెంటనే రైతులకు అందించాలని సొసైటీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.వెంటనే రైతులకు ఎరువులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిరిసిల్ల కలెక్టర్

-ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయడంలో

- ప్రింట్ మీడియా ఎలక్ట్రాన్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది

-మన ప్రజాప్రతినిధి పత్రిక ప్రజాప్రతినిధి టివి ఛానల్ కు అభినందన తెలిపారు జిల్లా కలెక్టర్



మనప్రజాప్రతినిధి// రాజన్న సిరిసిల్ల:రాజన్నసిరిసిల్లజిల్లా శుక్రవారం రోజున మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ముందుగా కలెక్టర్ కి శాల్వాతో సత్కరించి పూల మొక్కను బహుకరించారు అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ పులి మల్లేశంగౌడ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంపేట బాలాజీ, సిరిసిల్ల కాన్స్టెన్సీ రిపోర్టర్ నూనె శ్రీనివాస్ ,సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ ఆకులమురళిమోహన్ గౌడ్ ,బి సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకైక గొప్ప వృత్తి విలేఖర్

## -మనప్రజాప్రతినిధి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర నాగారం: మేడ్చల్ జిల్లా కీసర మండల్ నాగారం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తుందని ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లో తప్పులు... జీవితాంతం తప్పవు



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి: -నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దు చేస్తాం సత్తుపల్లి ఎం వి ఐ జే ఎన్ శ్రీనివాసరావు బిఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు అవగాహన ,కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం, పోలీస్ సీఐ కిరణ్డ్రైవింగ్ లో మనం చేసే తప్పులు ఎదుటివారు జీవితాంతం తిప్పలు పడేలా ఉండకూడదని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే ఎన్ శ్రీనివాస రావు అన్నారు రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో “జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు జరుగుతున్నాయిఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అధ్యక్షతన డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఎం వి ఐ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ఈ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ , తరచుగా ప్రమాదాలకు కారుకులయ్యే వారి లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. సత్తుపల్లి సిఐ కిరణ్ మాట్లాడుతూ నియమాలు ప్రజలకు చేరవేయటం ద్వారా ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను పరిష్కార మార్గాలను వివరించారు వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురై కుటుంబాలకు దూరం కావద్దని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం,పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపటం , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, తగినంత విశ్రాంతి తీసుకోకుండా వాహనాలు నడపటం, హెల్మెట్ లేకుండా నడపడం, అతివేగం, అజాగ్రత్త తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు. డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ. ఆర్టీసీలో రోడ్డు ప్రమాదాల కారణంగా సంస్థకు ప్రతి సంవత్సరం పెద్ద మొత్తంలో నష్టం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ. రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని డ్రైవర్లచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానంతరం “నేషనల్ డ్రైవర్స్ డే” సందర్భంగా ఆర్టీసీలో ఉత్తమ డ్రైవర్లకు, మెకానిక్ లకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిఐ విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం డిపో ఆవరణలో అధికారులు మొక్కలు నాటారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన సిరిసిల్ల డిపిఆర్ఓ

-మన ప్రజా ప్రతినిధి పత్రిక ఆధ్వర్యంలో ముదిరించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను

-సిరిసిల్ల జిల్లా డిపిఆర్ఓ శ్రీధర్ ఆవిష్కరించారు

-ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఎలక్ట్రాన్ వీడియో ప్రింట్ మీడియా కీలకమైన పాత్ర పోషిస్తుంది

-ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉండాలని సూచించారు

-మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ప్రజల్లో మరింత ముందుకు దూసుకెళ్లాలని కోరుకుంటున్నాను




మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల:రాజన్నసిరిసిల్లజిల్లా శుక్రవారం రోజున మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక క్యాలెండర్ డి పి ఆర్ ఓ జె శ్రీధర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనప్రజాప్రతినిధి పత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ పులి మల్లేశంగౌడ్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంపేట బాలాజీ, సిరిసిల్ల కాన్స్టెన్సీ రిపోర్టర్ నూనెశ్రీనివాస్ ,సిరిసిల్ల టౌన్ రిపోర్టర్ ఆకులమురళిమోహన్ గౌడ్ ,బి సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మల్లికార్జున్ రెడ్డి

## -మనప్రజాప్రతినిధి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన విఎంఆర్ స్కూల్ ప్రిన్సిపల్ వాకిటి మల్లికార్జున్ రెడ్డి



మనప్రజాప్రతినిధి// తెలుగు దినమేడ్చల్ కీసర బండ్లగూడ: మేడ్చల్ జిల్లా కీసర మండల్ దమ్మైగూడ మున్సిపల్ బండ్లగూడ పరిధిలో విఎంఆర్ స్కూల్ ప్రిన్సిపల్ వాకిటి మల్లికార్జున్ రెడ్డి చేతుల మీదుగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విఎంఆర్ స్కూల్ ప్రిన్సిపల్ వాకిటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే ఏకైక గొప్ప వృత్తి విలేఖరి అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక పనిచేస్తుందని ప్రత్యేక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పత్రిక యాజమాన్యానికి సిబ్బందికి విలేఖరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# డ్రైవర్స్ డే ఘనంగా




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి :డ్రైవర్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతడ్రైవర్స్ డే సందర్భంగా డ్రైవర్ లను సన్మానించిన,ఎం వి ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిఐ టి .కిరణ్, డిపో మేనేజర్ రాజ్యలక్ష్మివిదధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సత్తుపల్లి ఎం.వి.ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిఐ టి. కిరణ్, సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం సత్తుపల్లి డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం డ్రైవర్ లు అందరికీ గులాబీలు అందజేస్తూ డైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లను గౌరవించాలని, అంకితభావంతో పనిచేస్తూ వారు గమ్య స్థానాలకు భద్రంగా చేరవేస్తున్న డ్రైవర్లందరికీ డ్రైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిపో గ్యారేజీ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ డ్రైవర్లు అప్రమత్తతతో వ్యవహరించడం వల్లనే ప్రమాదాల నివారణ జరుగుతుందని వక్తలు డ్రైవర్లను కొనియాడారు. డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో ప్రమాదాల సగటును తగ్గించడంలో డ్రైవర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. సరియైన నిద్ర, అప్రమత్తతతోనే ప్రమాదాలను నివారించవచ్చునని ఆమె ఈ సందర్భంగా అన్నారు. అనంతరం సత్తుపల్లి డిపోలో 20 సంవత్సరాలుగా ప్రమాద రహిత డ్రైవర్లు గా గుర్తింపు పొందిన డ్రైవర్లు అబ్దుల్ గఫ్ఫార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన మెకానిక్ అమర్నాథ్ , శ్రామిక్ మహేంద్ర లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తో పాటు అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, టి ఐ శ్రీ సుబ్బారావు, కాంతారావు, బాలస్వామి,మెంబర్స్ సైదా